## 27,28 తేదీల్లో మహాధర్నా జయప్రదానికి పిలుపు

**ఏలూరు అర్బన్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాలో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి నారపల్లి రమణరావు పిలుపునిచ్చారు. గురువారం ఏలూరులోని ఓవర్ బ్రిడ్జి సెంటర్, గడియారపు స్తంభం వద్ద మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన నాలుగున్నరేళ్లలో భవన నిర్మాణరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణాలకు ఇసుక అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇసుక మాఫియాను అరికట్టలేకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల ఉపాధిని కాపాడాలని, బిల్డింగ్ మెటీరియల్ ధరలు తగ్గించాలని,నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి వీరంకి సాయిబాబు, మదర్ థెరిస్సా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సంతోష్, జె.శ్రీనివాసు, మాధవ, బత్తుల బుజ్జి పాల్గొన్నారు.

# పాయిజన్ కేసంటే రిఫరే..!

**ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందని వైద్య సేవలు**
**పురుగుల మందు తాగిన రోగుల పరిస్థితి దారుణం**
**విజయవాడకు రిఫర్, లేదంటే జనరల్ వార్డుకు తరలింపు**
**అత్యవసర వైద్యం అవసరమైనా ఐసియుకి తరలించని పరిస్థితి**
**రోగి బంధువులు నిలదీస్తేనే ఐసియుకి సిఫార్సు**
**అప్పటికే చేజారుతున్న ప్రాణాలు**

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యం తాండవిస్తోంది. ముఖ్యంగా పురుగుల మందు (పాయిజన్) తాగిన రోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం కారణంగా రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఆసుపత్రిగా ఉండగా ఉత్తమ సేవలందించిన ఏలూరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ కాలేజీగా మారిన తర్వాత రోగులకు సరైన వైద్యం అందించని దుస్థితి ఏర్పడిందనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది. సీనియర్ డాక్టర్లు ఇక్కడ నుంచి వెళ్లిపోవడం, వచ్చిన వారు రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదనే చర్చ రోగుల్లో నెలకొంది. దీంతో ఒకప్పుడు ప్రతిరోజూ దాదాపు 1500కుపైగా ఉండే ఓపి సేవలు ప్రస్తుతం తగ్గిపోయాయని చెబుతున్నారు. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తుంటారు. ముఖ్యంగా పురుగులమందు తాగిన కేసులు జిల్లా నలుమూలల నుంచి ఇక్కడికే వస్తుంటాయి. స్థానికంగా ఉన్న ఏ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినా పాయిజన్ కేసులను ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికే పంపిస్తున్నారు. అయితే ఇక్కడ మాత్రం వైద్యం అందకుండా పోతోంది. పురుగుల మందు తాగిన రోగికి ప్రథమ చికిత్సగా తాగిన మందును కక్కిస్తారు. తర్వాత అత్యవసర వైద్యం అందించాల్సి ఉంటుంది. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మాత్రం అందుకు భిన్నంగా నడుస్తోంది. ప్రాథమిక చికిత్స పూర్తయిన తర్వాత అత్యవసర వైద్యం అందాలంటే ఐసియుకి పంపించాల్సి ఉంటుంది. ఇక్కడ అలా జరగడం లేదు. ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత విజయవాడ తీసుకెళ్లాలంటూ రోగుల బంధువులను భయపెడుతున్నారు. మాట వినకుంటే జనరల్ వార్డుకు పంపించి సాధారణ రోగుల మాదిరిగానే పరిగణిస్తున్నారు. పాయిజన్ తీసుకున్న కేసులో రోగి పరిస్థితి గంటగంటకూ మారుతోంది. అత్యవసర వైద్యం అందించకుండా జనరల్ వార్డులో ఉంచడం ఏమిటని రోగి బంధువులు నిలదీస్తున్న ఘటనలు కోకొల్లలు. రోగుల బంధువులు నిలదీసిన తర్వాతే ఐసియుకి పంపిస్తుండటం గమనార్హం. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని రోగుల బంధువులు చెబుతున్నారు. ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐసియు విభాగం పటిష్టంగా ఉంది. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు మంచి వైద్యం అందిస్తారనే నమ్మకం రోగులకు సైతం ఉంది. అయితే అత్యవసర వైద్యం అవసరమైన పాయిజన్ కేసులను వెంటనే ఐసియుకి ఎందుకు పంపడం లేదో ఏ ఒక్కరికీ అర్థం కావడం లేదు. పురుగులమందు తాగిన వ్యక్తి తిరిగి కోలుకోవడం కొంచెం కష్టమై ఉండొచ్చు. అలాగని అత్యవసర వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రోగుల బంధువులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అత్యధిక కేసులను విజయవాడకు రిఫర్ చేస్తున్నారనే అపవాదు ఇప్పటికే ఏర్పడింది. ఆసుపత్రిలో వైద్య సదుపాయాల అందజేతపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఎంతోమంది పేదలు ప్రతిరోజూ ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తుంటారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి సారించి సరైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

## రైల్వే ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వేను ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, ప్యాసింజర్ రైళ్లు కొనసాగించాలని, రైల్వేలను పటిష్టం చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి నిర్వీర్యం చేస్తోందన్నారు. అందులో భాగంగా రైల్వేరంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు పూనుకుందని విమర్శించారు. రైల్వే స్టేషన్లు, రైళ్లు, రైల్వే మార్గాలు, మౌలిక సదుపాయాలకు సంబంధించి అన్ని విభాగాల్లోకి కార్పొరేట్ సంస్థలకు ద్వారాలు తెరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా రైల్వేరంగం మొత్తం కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుందని విమర్శించారు. ఏడాదికి రూ.2.5 లక్షల కోట్ల ఆదాయం వస్తున్న పాడి గేదె వంటి రైల్వే రంగాన్ని పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. రైల్వేలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులు భర్తీ చేయకుండా ప్రమాదాలకు ప్రభుత్వమే కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాల్సింది పోయి సమస్యలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. భారత రైల్వే ఆదాయంలో 65 శాతం పైగా సరుకు రవాణా ద్వారానే వస్తుందని, సరుకు రవాణా కూడా ప్రయివేటీకరణ చేసేందుకు మోడీ ఉత్సాహం చూపిస్తున్నారని విమర్శించారు. వృద్ధులు, వికలాంగులు, జర్నలిస్టులు, ఇతర వర్గాలకు ఇస్తున్న సబ్సిడీలు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైల్వేలను రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో సిఐటియు నాయకులు బి.సోమయ్య, సిహెచ్.సుందరయ్య, వి.సాయిబాబు, టిపిఆర్.దొర, కోటేశ్వరరావు, శాస్త్రులు నాయకత్వం వహించారు.

## సరిహద్దు చెక్‌పోస్టు వద్ద పటిష్ట భద్రత : డిఐజి

**ప్రజాశక్తి - జీలుగుమిల్లి**

సరిహద్దు ప్రాంతాన్ని మ్యాపులో పరిశీలిస్తున్న డిఐజి

రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్ తెలిపారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతితో కలిసి జీలుగుమిల్లి సిఐ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని వివిధ స్టేషన్‌ల వార్షిక రికార్డులను పరిశీలించారు. అనంతరం భౌగోళిక స్వరూపం, రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే వారిపై కూడ ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు గుండా చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు. సరిహద్దు గుండా అక్రమ మద్యం, డబ్బు వంటివి ప్రవేశించకుండ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ 124 రైడింగ్ కేసులు నమోదు చేశామని, 809 లీటర్ల ఐడి లిక్కర్‌ను సీజ్ చేశామని, 34 కేసులలో (679 లీటర్లు) ఎన్‌డిపిఎల్(నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్)ను సీజ్ చేశామని తెలిపారు. అలాగే 10300 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేయడం జరిగిందని,అదే విధంగా 204 కేజీల గంజాయి ని సీజ్ చేశామని, 220 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి మేరీ ప్రశాంతి, పోలవరం, కుక్కునూరు సిఐలు వెంకటేశ్వరరావు, విజయబాబు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## చెరకుకు మద్దతు ధర కల్పించాలి

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

2023-24 చెరకు క్రషింగ్ సీజన్‌కు ఆంధ్రా సుగర్స్ యాజమాన్యం టన్నుకు రూ.3,200 మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధర ఏ మాత్రమూ సరిపోదని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. స్థానిక అన్నే భవనంలో చెరకు మద్దతు ధరపై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులను పరిగణనలోకి తీసుకుని మద్దతు ధరను ప్రకటించలేదన్నారు. జాతీయ వ్యవసాయ కమిషన్ ప్రతిపాదించిన విధంగా చెరకు సాగు ఖర్చులు లెక్కించి వాటిపై 50శాతం పెంచి ధర నిర్ణయిస్తే టన్ను చెరకుకు రూ.ఐదు వేలు ఇవ్వాలని కోరారు. రవాణా, కటింగ్ ఛార్జీలు భారీగా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కటింగ్, రవాణా ఛార్జీలు యాజమాన్యాలే భరిస్తున్నాయని చెప్పారు. చెరకు రైతులకు ప్రోత్సాహకాలను ప్రభుత్వంగానీ, యాజమాన్యం గానీ అందించకుండా చెరకు సాగును దెబ్బతీశారని చెప్పారు. ప్రస్తుత కటింగ్ సీజన్‌కు చెరకు టన్నుకు రూ.ఐదు వేలు ప్రకటించి చెరకు రైతులను ఆదుకోవాలని కోరారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ప్రజాశక్తి - ఏలూరు టౌన్**

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, వాటికి అలవాటు పడి బతుకు దుర్భరం చేసుకోవద్దని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గురువారం ఏలూరు గాంధీనగర్‌లోని గాంధీ నగరపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తుపదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా వివారించారు. ఈ సందర్భంగా గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ప్రాణాంతకమన్నారు. జోనల్ కో ఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థి దశలో ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కుంగిపోతారని తెలిపారు. చెడు అలవాట్లు ఒకరి నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని, కేన్సర్, ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, విద్యార్థులకు మత్తుపదార్థాల దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం జోనల్ కో ఆర్డినేటర్ ఎస్.జాకబ్ రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డి-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావొచ్చని, ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు ఏలూరు జిల్లాలోని నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇలాంటి సమస్యలతో ఉన్నవిద్యార్థులకు, యువతకు నూజివీడు మండలం పొలసనపల్లి లో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చని, వివరాలకు 9490492020 నెంబర్‌కు ఫోన్ చేయొచ్చని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో నవ జీవన్ బాల భవన్ జోనల్ కో ఆర్డినేటర్లు బి.నెహెమ్యా, డి.రజిత, ఉపాధ్యాయులు ప్రతాప్, సురేంద్ర, బెనర్జీ, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నమూనా చెక్కును అందిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

## 431 మందికి కళ్యాణమస్తు, షాదీతోఫా లబ్ధి

**ప్రజాశక్తి - ఏలూరు**

జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు / షాదీ తోఫా కింద జూలై, సెప్టెంబర్- 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 431 మంది లబ్ధిదారులకు రూ.3.42 కోట్ల లబ్ధి చేకూరిందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కళ్యాణమస్తు / షాదీ తోఫా ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వధువుల తల్లుల ఖాతాల్లోకి జమ చేశారు. ఏలూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిఆర్ డిఎ పీడీ ఆర్.విజయరాజు, బిసి కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పలత, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.నాగరాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.కృపావరం, లబ్దిదారులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎస్‌సి కేటగిరీ (ఇంటర్ క్యాస్ట్ కింద 14 మంది) కింద 164 మంది లబ్ధిదారులకు రూ.కోటీ 69 లక్షల 50 వేలు లబ్ధి చేకూరిందన్నారు. ఎస్‌టి కేటగిరిలో మంది 35 మందికి రూ.37 లక్షలు జమ చేశారన్నారు. బిసిలకు 211 మందికి రూ.1.13 కోట్లు, మైనారిటీ లబ్ధిదారులు 13 మందికి రూ.13 లక్షల లబ్ధి కలిగిందన్నారు. వికలాంగుల కేటగిరిలో నలుగురికి ఒక్కొక్కరికి లక్షా 50 వేల రూపాయలు చొప్పున ఆరు లక్షల రూపాయలు జమ అయ్యాయన్నారు. బిసిఒడబ్ల్యూడబ్ల్యూబి కింద నలుగురికి రూ.లక్షా 70 వేలు జమ చేశామన్నారు. ఈ సందర్భంగా పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లల చదువుకు సిఎం జగన్ అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు.

# జిల్లాలో పలుచోట్ల కుండపోత

**స్తంభించిన జనజీవనం - తడిసిన ధాన్యం - అన్నదాతకు తీవ్ర నష్టం**

**ప్రజాశక్తి - యంత్రాంగం**

ఏలూరులో..

జిల్లాలో పలుచోట్ల భారీవర్షం కురిసింది. గత రెండురోజులుగా ఆకాశం మేఘావృతమై తరచూ చిరుజల్లులు పడుతున్నాయి. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. ప్రస్తుతం వరి మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో అన్నదాతకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో, రోడ్ల వెంబడి ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. పనల మీద ఉన్న వరి తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లాలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, భీమడోలు, ఏలూరు పట్టణం, రూరల్, కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, నూజివీడు తదితర మండలాల్లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఆయా ప్రాంతాల్లో రైతులు పంటను కాపాడుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. తడిసిన ధాన్యం చూసి కన్నీటి పర్యంతమవుతున్నారు. ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని, రంగుమారి కొనుగోలు చేసే అవకాశం ఉండదని, పెట్టుబడులు, కష్టం అంతా 'నీటి'పాలేనని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఏలూరు అర్బన్ :** ఏలూరు నగరంలో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఒక్కసారిగా వాతావరణం మేఘావృతమై చల్లబడి భారీవర్షం కురిసింది. మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు వచ్చి తరచూ చిరుజల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో సుమారు గంటపాటు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. పత్తేబాద, ఆర్ఆర్ పేట, కొత్తపేట, పవర్‌పేటలోని రోడ్లలో మోకాళ్లలోతు నీరు చేరింది. నగరంలో అనేక ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడంతో వర్షానికి తడిసి తీవ్రదుర్గంధం వెదజల్లుతుంది. రోడ్లపక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు వర్షానికి ఇబ్బంది పడ్డారు. సామగ్రి తడిసిపోయి నానా అవస్థలు పడ్డారు. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు వదిలే సమయం కావడంతో చాలామంది విద్యార్థులు, ఉద్యోగులు తడుచుకుంటూనే ఇళ్లకు చేరారు.

ముదినేపల్లిలో..

మరోపక్క ఏలూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో వరి కోతలు జరుగుతుండడంతో పొలాల్లోని ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రోడ్లపైన, చేలల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. మాసూళ్లు పూర్తయిన ధాన్యం జాగ్రత్త చేసుకునే అవకాశం కూడా లేకపోవడంతో వర్షానికి తడిసిపోయింది. మొలకలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆశాలపై పనిభారం తగ్గించాలి

**ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ**

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

మాట్లాడుతున్న పోశమ్మ

ఆశాలపై పని భారం తగ్గించాలని, వారికి సంబంధం లేని పనులను చేయించొద్దని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో కమల అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోశమ్మ మాట్లాడుతూ ప్రతిరోజూ 26 రికార్డులు రాయాలని, ఆన్‌లైన్ పనులు చేయాలని, ఎలాంటి శిక్షణా ఇవ్వకుండా ఆశాలపై పని భారం పెంచుతున్నారని, పనిచేయని ఫోన్లు ఇచ్చి ఆన్‌లైన్ పనులు ఎలా చేస్తారని ఆమె ప్రశ్నించారు. పదివేలు జీతం ఇస్తూ రూ.20 వేల ఫోన్ కొనుక్కోమని, సొంత ఫోనులో పనిచేయమని అధికారులు వేధించడం దుర్మార్గమన్నారు. తక్షణం అధికారుల వేధింపులు ఆపకుంటే జిల్లా స్థాయిలో 36 గంటల ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 లేవు ఇవ్వాలని, రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని, వైద్య రంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి, లోకేశ్వరి, కుమారి, నాగమణి, అరుణ, శిరోమణి, శాంత కుమారి, కనకదుర్గ, వరలక్ష్మి, ప్రభావతి, పోచమ్మ, మంగతాయారు పాల్గొన్నారు.

## సిడిపిఒకు అంగన్‌వాడీల సమ్మె నోటీసు

**ప్రజాశక్తి - చింతలపూడి**

నోటీసు అందిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చేనెల ఎనిమిదో తేదీ నుంచి సమ్మె చేపడుతున్నామని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు బిజెఎన్.కుమారి, చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సరోజని, టి.మాణిక్యం తెలిపారు. ఈ మేరకు సమ్మె నోటీసును సిడిపిఒ టి.లీలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మాదిరి ఇక్కడ కూడా అంగన్‌వాడీలకు అన్ని సౌకర్యాలూ కల్పించాలని కోరారు. పని భారం పెరిగింది తప్ప జీతాలు మాత్రం పెరగడం లేదని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మె చేపడుతున్నామని తెలిపారు. ఏళ్లతరబడి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. సిఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నిత్యావసరాల ధరలు ఒకవైపు విపరీతంగా పెరుగుతుంటే జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని ఉన్నత న్యాయస్థానాలు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నత్త వెంకటేశ్వరరావు, జి.సరళ, డి.ఫణివర్ధిని, అరుణ, కవిత, చెన్నకేశ్వరి, ఈశ్వరి, శాంతిశ్రీ పాల్గొన్నారు.

## భూస్వాముల చేతుల్లో 22 వేల ఎకరాల అసైన్డ్ భూమి

**స్వాధీనం చేసుకుని పేదలకు పంచండి - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

సువిశాల వ్యవసాయ క్షేత్రం కలిగిన ఏలూరు జిల్లాలో వ్యవసాయరంగానికి సహకారం అందిస్తామన్న సిఎం జగన్ తన హామీని నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.వెంకటేశ్వర్లుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా పి.రామకృష్ణ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో భూమిలేని 752 మంది పేదవారికి 693.25 ఎకరాల భూమిని పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ ప్రకటించారని తెలిపారు. కానీ జిల్లాలో సుమారు 22 వేల ఎకరాల అసైన్డ్ భూములున్నాయన్నారు. నిరుపేదలకు వారి భూములపై శాశ్వత హక్కు కల్పించడం, వారి ఆత్మగౌరవాన్ని పెంచడమేనని చెప్పడమే గాని ఆచరణకు నోచుకోలేదన్నారు. ఏడాది నుండి దోసపాడు దళితులు, పేదలు అసైన్మెంట్ భూముల కోసం పోరాడుతున్నప్పటికీ కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. దెందులూరు మండలం దోసపాడు, పోతునూరు, కొవ్వలి, దెందులూరు గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందన్నారు. జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంలో సుమారు 350 ఎకరాల సీలింగ్ భూమి ఉందన్నారు.

చింతలపూడి, టి.నరసాపురం, చాట్రాయి, ముసునూరు మండలాల్లో వేలాది ఎకరాల అసైన్మెంట్, సీలింగ్ భూములు భూస్వాముల కబంద హస్తాల్లో ఉన్నాయన్నారు. ఈ భూములు మండల రెవెన్యూ శాఖ అధికారుల కనుసన్నలోనే భూస్వాములు సాగు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ చెప్పడం సిగ్గుచేటన్నారు. ఈ జిల్లాలో వేలాది ఎకరాల భూములను భూస్వాములకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వం నిర్ణయం ఉందని తెలిపారు. దీనివలన దళితులు గిరిజనులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. టీ నర్సాపురం మండలంలో రామమ్మగూడెం గిరిజనుల పైన మండల రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసులు బైండ్ ఓవర్ కేసులు పెట్టి గిరిజన మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. చింతలపూడి తాలూకాలో వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంత మయ్యాయని తెలిపారు. కాబట్టి జిల్లాలో ఉన్న 16 రకాల ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అసలైన అసైన్డ్‌దారులను గుర్తించి వారికి భూమి పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ఉద్యమానికి ప్రజలందరినీ ఐక్యం చేస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం, జిల్లా ఉపాధ్యక్షులు టి.ముత్యాలమ్మ, ఎస్.మహంకాళిరావు, సహాయ కార్యదర్శి ఎం.సుధారాణి, నాయకులు ఎం.ప్రభాకర్, హోలీ మేరీ, దాసు, మాధవ, శ్రీదేవి, సాయికృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఎలిజా, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పద్మశ్రీ

## జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి : పద్మశ్రీ

**ప్రజాశక్తి - జంగారడ్డిగూడెం**

జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామని ఎంఎల్‌ఎ ఎలిజా, ఉమ్మడి జిల్లా జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ తెలిపారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురంలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ క్రమంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ నీటి ట్యాంక్, రూ.21 లక్షల అంచనాతో జిల్లా ప్రజా పరిషత్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే జగనన్న కాలనీలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, శ్రీనివాసపురం సర్పంచి యడ్లపల్లి రాధిక, స్థానిక వైసిపి నాయకులు మేడవరపు సాగర్, మండవల్లి సోంబాబు, బివిఆర్.చౌదరి పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

లక్ష్మణరావు

రామాంజిబాబు

**ప్రజాశక్తి - టి.నరసాపురం**

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైందని ఆ సంఘం అధ్యక్షులు జి.లక్ష్మణరావు తెలిపారు. చింతలపూడి లయన్స్ క్లబ్‌లో రాష్ట్ర కార్యవర్గసభ్యులు పూరేటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన యుటిఎఫ్ యూనియన్ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా జి.లక్ష్మణరావు, కార్యదర్శి టి.రామాంజిబాబు, గౌరవ అధ్యక్షులు కె.గంగరాజు, కోశాధికారి కె.బాలకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణవేణి, బి.కృష్ణ ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ యూనియన్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. మండలంలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడతామని, యూనియన్ సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

కృత్రిమ కాళ్లు అందిస్తున్న రమాదేవి

## వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందజేత

**ప్రజాశక్తి - ఆగిరిపల్లి**

వికలాంగులకు కృత్రిమ అవయవవాలను అందించడం వల్ల వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించవచ్చని నూజివీడు సీడ్స్ అధినేత మండవ రమాదేవి అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి హీల్-ఎలిజబెత్ ఫాంటన్ లెగసీ ఆఫ్ హోప్ కృత్రిమ అవయవ కేంద్రంలో ఐదుగురు వికలాంగులకు ఆమె కృత్రిమ కాళ్లను అందించారు. సదరు కృత్రిమ అవయవాలకు ఆమె నగదును అందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ప్రతినిధులు నూతక్కి అరుణకుమారి, మండవ సునీత, ఎంవి.నారాయణ, హీల్ కార్యదర్శి టి.లక్ష్మి, సీనియర్ టెక్నిషియన్ కె.చిన్నా, పిఎస్.వరకుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొరగం శ్రీనివాసులు

## 'వైసిపి పాలనకు చరమగీతం పాడాలి'

**ప్రజాశక్తి - టి.నరసాపురం**

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు చమర గీతం పాడాలని టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని మక్కినవారిగూడెంలో గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే 18 ఏళ్లు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1500, తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు రూ.15 వేలు, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాతలకు ఏడాదికి రూ.20 వేలు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జయ్యవరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు, నల్లూరి వెంకట చలపతిరావు , ఆచంట అనిల్, అలపాటి పాపారావు, మద్దపాటి ప్రభు, సందేపూడి సాయి, వాసిరెడ్డి రామకృష్ణ, పొట్టా రామారావు పాల్గొన్నారు.

## నేరాలు - ఘోరాలు

### ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్**

ఉరేసుకుని ఎలక్ట్రిషియన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరులోని బాలయోగి వంతెన ప్రాంతానికి చెందిన ముసనాడ రాఘవాచారి(39)కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవల శంకరమఠంవీధిలోని ఒక రీమోడల్ బిల్డింగ్ ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు చేస్తున్నాడు. బుధవారం కూడా యధావిధిగా పనులు చేసి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి ఆ భవనం వద్దకు వచ్చి గదిలో ఉరేసుకుని మృతి చెందాడు. తెల్లవారుజామున సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించారు.

### వివాహితను వేధించిన వ్యక్తికి జైలు, జరిమానా

**ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్**

వివాహితను అసభ్య పదాజాలంతో దూషిస్తూ ఆమెను వేధిస్తున్న వ్యక్తికి మూడేళ్ల జైలు, రూ.11 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. వివరాల ప్రకారం... నగరంలోని గిలకలగేటు ప్రాంతానికి చెందిన సూరిబాబు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సూరిబాబు ఇంట్లో లేని సమయంలో అతని ఇంటికి సమీపంలో నివాసం ఉంటున్న భీముని పవన్‌కుమార్ సూరిబాబు భార్యను అసభ్య పదజాలంతో దూషించేవాడు. తన కోరిక తీర్చాలని వెంటపడుతూ ఉండేవాడు. 2021 జనవరి 20వ తేదీన ఒంటరిగా స్నానాల గదిలో ఉన్న సమయంలో ఆమెను పట్టుకునేందుకు పవన్ ప్రయత్నించాడు. దీంతో వివాహిత రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి టూ టౌన్ ఎస్ఐగా పని చేస్తున్న కిషోర్‌బాబు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు వాదోపవాదాలు గురువారం పూర్తయ్యాయి. ఈ కేసులో నిందితుడు భీముని పవన్‌కుమార్‌పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి అతనికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.11 వేల జరిమానా విధిస్తున్నట్లు తీర్పు చెప్పారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు సిబ్బందికి పోలీసు అధికారులు అభినందనలు తెలిపారు.

### వ్యక్తి అరెస్టు

**ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్**

మద్యం సీసాలు కలిగి ఉన్న ఒక వ్యక్తిని ఏలూరు టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరులోని హనుమాన్‌నగర్‌కు చెందిన లక్కోజు సురేష్ ఏలూరు పాతబస్టాండ్ వద్ద ఐదు మద్యం బాటిల్స్ బ్యాగ్ పెట్టుకుని అనుమానాస్పదంగా తిరుగుతుండగా టూ టౌన్ పోలీసులు అతనిని గురువారం సాయంత్రం అరెస్టు చేశారు. అతడి నుంచి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

**నగదు, సిగరెట్ పెట్టెలను అపహరిస్తున్న వ్యక్తి...**

**ఏలూరు స్పోర్ట్స్** :కిళ్లీషాపును పగులగొట్టి నగదు, సిగరెట్ పెట్టెలను అపహరించుకుపోతున్న వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామానికి చెందిన కలిదిండి ఆంజనేయులు కిళ్లీషాపు నిర్వహిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున ఏలూరు - పోణంగి రోడ్డులోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన గుబ్బల నరేష్ ఆ కిళ్లీ షాపును పగులగొట్టి అందులోని రూ.ఐదు వేల నగదు, 20 సిగరెట్ పెట్టెలను అపహరించుకుని వెళుతుండగా గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతడిని రిమాండ్‌కు తరలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

## జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ యేసుదాసుకు ఉద్యోగోన్నతి

**ప్రజాశక్తి - ఏలూరు**

ఏలూరు పరిశ్రమల శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న పి.యేసుదాసు ఉద్యోగోన్నతిపై మంగళగిరిలో పరిశ్రమలశాఖ కేంద్ర కార్యాలయం జాయింట్ డైరెక్టరుగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఏలూరులో రిలీవ్ అయ్యారు. వీరు సెప్టెంబరు 2015 నుంచి డిఐసి ఏలూరులో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. 2020 అక్టోబర్ నుంచి వివిధ దశల్లో ఏలూరు జిల్లా పరిశ్రమల కేంద్రం, గుంటూరు జిల్లా పరిశ్రమల కేంద్రాల్లో జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. 2019 జనరల్ ఎలక్షన్లలో మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసరుగా, పోడూరు, లింగపాలెం మండల స్పెషల్ ఆఫీసరుగా కొంతకాలం పని చేశారు.

శ్రీపూజకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

## దిశా పోలీస్‌స్టేషన్‌లో ట్రెయినీ అసిస్టెంట్ కలెక్టర్

**ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్**

ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ ఏలూరు దిశా పోలీస్‌స్టేషన్‌లో విధుల నిర్వహణపై గురువారం తర్ఫీదు పొందారు. ఏలూరు రెవెన్యూ విభాగంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ కొన్నిరోజులుగా నగరంలోని రెవెన్యూ, పోలీస్ విభాగాల్లో, ఆయా శాఖల్లో, ఆయా పోలీసు అధికారులు సిబ్బంది నిర్వహించే విధులపై తర్ఫీదు పొందుతున్నారు. ఇందులో భాగంగా నగరంలోని దిశ పోలీస్‌స్టేషన్‌ను నిర్వహించే విధులపై గురువారం తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా దిశా పోలీస్‌స్టేషన్ సిఐ విశ్వం, ఎస్ఐ క్రాంతిప్రియలు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె దిశ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహించే విధులు, రికార్డుల నిర్వహణ, కేసులో విచారణ వంటి అంశాలపై తర్ఫీదు పొందారు. మహిళలపై జరిగే దాడులు, అఘాయిత్యాలను నిలుపుదల చేయడం, ఈ కేసుల్లో నమోదు చేయాల్సిన సెక్షన్లు వంటి అంశాలపై తర్ఫీదు పొందారు.

డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం**

రోడ్డు ప్రమాదాల నివారణకు వేగ నియంత్రణ చర్యలు చేపట్టామని ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీనివాసపురం జంక్షన్ బైపాస్ రోడ్డు వద్ద గురువారం వేగ నియంత్రణ కోసం రిఫ్లెక్స్ స్టిక్కర్లు అంటించిన డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వాహనదారులు అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రధాన క్రాస్ రోడ్ల వద్ద వేగ నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధన్యజీవి తిప్పాని లక్ష్మీకాంతం

### వర్ధంతి సభలో ఐద్వా జిల్లా కన్వీనర్ హైమావతి

**ప్రజాశక్తి - ఏలూరు అర్బన్**

అమరజీవి తిప్పాని లక్ష్మీకాంతం ధన్యజీవి అని ఐద్వా జిల్లా కన్వీనర్ పి.హైమవతి అన్నారు. స్థానిక ఐద్వా కార్యాలయంలో లక్ష్మీకాంతం వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. ఈ సభలో హైమావతి మాట్లాడుతూ లక్ష్మీకాంతం ఐద్వా ఏలూరు పట్టణ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. అప్పట్లో ఏలూరు పట్టణంలో వీధుల్లో మద్యం దుకాణాల నిర్వహణ, సినిమా థియేటర్‌లలో అశ్లీల చిత్రాల ప్రదర్శనలపై ఐద్వా జిల్లా ఉద్యమ నిర్మాత అయిన అల్లూరి మన్మోహని (అమ్మజి) నేతృత్వంలో ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సిఐటియు నాయకులు పి.కిషోర్ మాట్లాడుతూ లక్ష్మీకాంతం పేరున పవర్‌పేటలో పేదలకు ఉపయోగపడేవిధంగా జనరిక్ మందుల షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏలూరు పట్టణంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నాటి నుంచి నేటి వరకు ఐద్వా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు సుకన్య, శారద, రాజ్యలక్ష్మి, శైదాని పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఐద్వా జిల్లా కన్వీనర్ హైమావతి

# అగ్ని ప్రమాద బాధితులకు ఎంపీ పరామర్శ

**ప్రజాశక్తి - ముసునూరు**

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని చెక్కపల్లి గ్రామానికి చెందిన నక్కా చెన్న కేశవులుకు చెందిన పూరిల్లు నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఎంపీ శ్రీధర్ బాధిత కుటుంబసభ్యులను గురువారం పరామర్శించారు. అనంతరం నూజివీడు డివిజన్, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం, నూతన గృహం మంజూరు చేయాలని ఆదేశించారు. వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, వైసిపి నాయకులు కాటేపల్లి రమేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎంపీ శ్రీధర్

# సమగ్ర భూసర్వేతో అర్హులందరికీ న్యాయం

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి సభ్యులు బాలసూర్యనారాయణరాజు

**ప్రజాశక్తి - టి.నరసాపురం**

సమగ్ర భూ సర్వేతో అర్హులందరికీ న్యాయం జరుగుతుందని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణరాజు అన్నారు. మండలంలోని కేతవరం గ్రామ సచివాలయం వద్ద గురువారం గ్రామ రెవెన్యూ సదస్సు సర్పంచి తడికలపూడి శివమాధవి కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూర్యనారాయణరాజు మాట్లాడుతూ కేతవరంలో గతంలో జరిగిన భూ పంపిణీలో నిజమైన అర్హులకు నష్టం జరిగిందని తెలిపారు. గ్రామంలో డ్రోన్ సర్వే జరిగిందని, డేటా వచ్చిన తరువాత గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించి భూస్వాముల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూసర్వేతో పేదలం దరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జెవి.సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు బొడ్డపాటి రాంబాబు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణ తప్పనిసరి

**ప్రజాశక్తి - చింతలపూడి**

ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరలించాలని చింతలపూడి సిఐ మల్లేశ్వరరావు అన్నారు. పట్టణంలో పోలీస్ అధికారులు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం సంయుక్తంగా గురువారం హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ ప్రమాదాల వల్ల జరిగే నష్టం ఒక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌కి సమానమన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యమన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపటం, ఆటోల్లో పరిమితికి మించి జనాలను తరలించడం, అతివేగం, సీట్ బెల్ట్ లేకుండా నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలందరూ భద్రత ప్రమాణాలు పాటించి, తమకు నష్టం జరగకుండా, ఎదుటివారు కూడా నష్టపోకుండా, హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎస్ఐ ప్రసాద్, శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సురేష్, డి.మధు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు

# 'ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దే'

**ప్రజాశక్తి - జీలుగుమిల్లి**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని స్వర్ణవారిగూడెం సచివాలయంలో గురువారం నిర్వహించిన పల్లెకు పోదాం, వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బోర్డును సచివాలయంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఈ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడిపై ఉందని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దానికి తగ్గట్లుగా ప్రతి సచివాలయ గృహ సారథు లు, కన్వీనర్లు అందరూ కృషి చేసి రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం గంగన్న గూడెం, దిబ్బగూడెం గ్రామాల్లో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో జరిగిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోర్స పోసమ్మ, సర్పంచి కోర్స వెంకటలక్ష్మి, అధ్యక్షులు ప్రసాద్, వైస్ ఎంపిపి సోమగని శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు సున్నం సురేష్, ఎం.వెంకటలక్ష్మి, నాయకులు గూడవల్లి శ్రీనివాస్, సిహెచ్.శ్రీను, కక్కిరాల రాము, చక్రి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**టి.నరసాపురం** : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి సిఎం జగన్ చరిత్ర సృష్టించారని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. మండలంలోని బండివారిగుడెంలో గురువారం నిర్వహిం చిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయ న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు రైతులకు రుణమాఫీ చేస్తానని అధికారంలో కొచ్చి, రైతులకు మొండి చేయి చూపించాడని, డ్వాక్రా మహిళలను నిండా ముంచాడని, నిరుద్యోగులకు భృతి ఇస్తానని మోసం చేశాడని చెప్పారు. యువతకు ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేశాడన్నారు. కరోనా వల్ల రాష్ట్రం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రతి సంక్షేమ పథకాన్ని వాలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని కొనియాడారు. ఆరోగ్యశ్రీని పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమం లో దాసరి దేవానంద్, జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

**పోలవరం** : వైసిపి మండల అధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామమైన గెడ్డపల్లి సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గెడ్డపల్లి సచివాలయంలో జగనన్న చేసిన సంక్షేమ కార్యక్రమాలను అక్కడ ప్రజలకు బుగ్గా మురళీకృష్ణ వివరించారు. గెడ్డపల్లి సచివాలయ పరిధిలో ప్రజలకు ఇప్పటివరకు సంక్షేమ కార్యక్రమల కోసం వెచ్చించిన నగదు పట్టికను, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని బుగ్గా మురళీకృష్ణ చేపట్టారు. రాత్రి గడ్డపల్లి గ్రామంలో సమస్యలను తెలుసుకుని సర్పంచి శారదా ఇంటి వద్ద నాయకులు పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపల్లి సర్పంచి శారద, వైసిపి మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, సెక్రటరీ యు.రాజారావు, పోలవరం పంచాయతీ ఉపసర్పంచి కోనసీక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కులగణన సర్వేపై అవగాహన

ముసునూరు : మాట్లాడుతున్న ఎంపిడిఒ జి.రాణి

**ప్రజాశక్తి - ముసునూరు**

92 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే ప్రభుత్వ అధికారులతో చేపడుతున్నట్లు వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, ఎంపిడిఒ జి.రాణి తెలిపారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద తహశీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో కులగణన సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానాయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం సిఎం జగన్ అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి కులాలవారీగా గణాంకాల జాబితా తయారు చేసి సర్వే రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిడిఒ జి.రాణి మాట్లాడుతూ కులగణన చేసే సమయంలో అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో త హశీల్దార్ దాసరి సుధ, ఇఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్య నారా యణ, ఎఒ కూచి పూడి సాయిరామ్, జూనియర్ అసిస్టెంట్ సన్నీరాజన్, పం చాయతీ కార్యదర్శులు ఆరేపల్లి వెంకటేశ్వరరావు, మువ్వ స్రవంతి పాల్గొన్నారు.

**చింతలపూడి** :ఈ నెల 27వ తేదీ నుంచి కులగణన సర్వే నిర్వహించనున్నట్లు చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు తెలిపారు. పట్టణంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ మురళీకృష్ణ ఆధ్వర్యంలో కులగణన సర్వేపై వాలంటీర్లకు, ఐదు సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇళ్ల దగ్గర లేని వారి కోసం మరో వారం రోజులు గడువు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు సచివాలయల సెక్రటరీలు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఏలూరు టౌన్** :33పై 11 కెవి దెందులూరు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం 8:30 గంటల నుంచి రెండు గంటల వరకు దెందులూరు, సత్య నారాయ ణపురం, కొత్తగూడెం, కొమరేపల్లి, సింగ వరం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ తెలిపారు.

### పాస్‌పోర్టు పోయినది

KOLLABATHULA NANI BABU అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 26-09-2018న **S3923352** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్సు కాపీలు తీయించుకునేందుకు ది. 15-11-2023న నరసాపురం పట్టణం మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

**KOLLABATHULA NANI BABU**
**S/o. Kollabathula Durga Rao**
**D.No. 9-1-21/2, Opp: Church**
**Church Road, Narasapuram - 534275**
**W.G.Dist., A.P.**

### పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, యలమంచిలి మండలం, యలమంచిలి ఏటిగట్టు డోర్ నెం. 8-72 కు చెందిన కొడవటి వెంకటేష్, S/o. కొడవటి ఆంజనేయులు అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం. **P5219291** గల నా ఒరిజినల్ పాస్‌పోర్టు ది. 2-11-2023వ తేదీన మా ఇంటి వద్ద నుండి యలమంచిలి జిరాక్స్ సెంటర్‌కి జిరాక్స్ తీయించుకొను నిమిత్తం మోటారు సైకిల్‌పై వెళ్ళుచుండగా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

**కొడవటి వెంకటేష్**
**S/o. ఆంజనేయులు, డోర్ నెం. 8-72,**
**ఏటిగట్టు, యలమంచిలి, ప॥గో॥జిల్లా**
**సెల్: 79954 79035**

### మహారాజశ్రీ తణుకు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S. No. 376/2018**

*Between:*
Canara (e-Syndicate) Bank, Tanuku Rep. by its Manager -వాది
AND
1. శీలం దుర్గాప్రసాద్, S/o. వేంకటేశ్వరరావు, డో.నెం. 25-11-4, Old Municipality Street, Tanuku, Tanuku JCJC.
మరియు ఇరువురు -ప్రతివాద్దు

పై నెంబరు దావా ముగ్గురు ప్రతివాదులపై బాకీ మొత్తము **రూ. 95,246-07** దర్మిలా వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తము వాది దాఖలు చేసియున్నారు. 1వ ప్రతివాది కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు పైన తెల్పిన 1వ ప్రతివాది హాజరు నిమిత్తము ది. 19-12-2023న వాయిదా అయి ఉన్నది. 1వ ప్రతివాది **ది. 19-12-2023న** పైన తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లు** లగాయితు హాజరయి తమ యొక్క ఆక్షేపణలు దాఖలు చేసుకోవలెను ఇందుకు తప్పే యెడల 1వ ప్రతివాది యొక్క పరోక్షము నందు దావా తీర్మానింపబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది. ఈ ప్రకటన మహారాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రకటించడమైనది.

తణుకు **సి.యస్.వి.యస్.బుస్సీ**
ది.23-11-23 వాది తరపు న్యాయవాది

### మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**O.S. No. 63/2020**

*Between:*
Canara (e-Syndicate) Bank, Tanuku Rep. by its Manager -వాది
AND
1. Bhimireddi Venkateswara Rao, S/o. Pulla Rao, RTC Driver 353/48, APSRTC, Tanuku Depot, Tanuku, Tanuku JCJC.
మరియు ఇరువురు -ప్రతివాద్దు

వాది, ప్రతివాద్దుపై బాకీ మొత్తము **రూ. 3,42,789-65 పైసలు** దర్మిలా వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తము పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు దావా 1వ ప్రతివాది హాజరు నిమిత్తము ది. 08-12-2023న వాయిదా అయి ఉన్నది. 1వ ప్రతివాది **ది. 08-12-2023న** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టు వారి ఎదుట హాజరయి తన యొక్క ఆక్షేపణలు దాఖలు చేసుకోవలసియున్నది. ఇందుకు తప్పే యెడల పై నెంబరు దావా 1వ ప్రతివాది యొక్క పరోక్షము నందు తీర్మానింపబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

తణుకు **సి.యస్.వి.యస్.బుస్సీ**
ది.23-11-23 వాది తరపు న్యాయవాది

### In the Court of the Senior Civil Judge, Tadepalligudem

**E.P. No. 24/2023**
**O.S. No. 65/2007**

Canara Bank (A Govt. of India undertaking) Bhimavaram, rep. by its Manager ...D.Hr/ Plaintiff

1) M/s. Lakshmi Packages, rep. by its Prop: L.T.Srinivasa Chakravarthy, D.no. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
2) T.Srinivas Chakravarthi, S/o. Kasi Visweswara Rao, aged 42, resident of Door No. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
3) Maddipati Satish Babu, S/o. Ratnaji Rao, aged 42, Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist.,
4) Maddipati Leela Kumari, W/o. Satish Babu, aged 39, resident of Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist.,
...J.Drs/ Defendants

డి.హెచ్.ఆర్/వాది తరపున దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు దావాలో 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులకు డి.హెచ్.ఆర్/ వాది కోర్టు ద్వారా ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు ప్రాసెస్ బెటాలు కట్టినసూ 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు **దివి. 30-11-2023 సంవత్సరం తేదీ ఉదయం 10 గంటల** నుండి పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలందులకు మరియు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు తమ ఆక్షేపణలు తెల్పుకొనవలసినదిగాను యీ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. అట్లు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు హాజరు కాని యెడల వార్ల పరోక్షమందు యీ ఇపి తీర్మానం కాబడగలదని యిందుమూలముగా తెలియపరచడమైనది.

**పి.నరశింహం,** అడ్వకేట్, భీమవరం
**శ్రీ కాళ్ళకూరి కుసుమ హరనాధ్**
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
తేదీ:22-11-2023 సెల్:9849121863